# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 8.10.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 104 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


పంచమి

మంగళవారం, సూర్యోదయం: 6-08, సూర్యాస్తమయం: 5-59. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం తిథి: పంచమి ఉదయం 11-18 వరకు, తదుపరి షష్ఠి. నక్షత్రం: జ్యేష్ఠ తెల్లవారుజామున 4-09 వరకు. వర్జ్యం: ఉదయం 8-25 నుంచి ఉదయం 10-08 వరకు. రాహుకాలం: పగలు 3-00 నుంచి సాయంత్రం 4-29 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-30 నుంచి ఉదయం 9-17 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-50 నుంచి రాత్రి 11-39 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-42 నుంచి రాత్రి 8-25 వరకు.

## మైక్రో ఆర్ఎన్ఏ ఆవిష్కర్తలకు వైద్య నోబెల్



**అమెరికన్ శాస్త్రవేత్తలు విక్టర్ ఆంబ్రోస్, గ్యారీ రవ్‌కున్‌కు అవార్డు**

› 7

నిపుణ Guide to Excellence

**పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..**



## రుణమాఫీ పూర్తయ్యాకే రైతుభరోసా

**మరో 20 లక్షల మందికి మాఫీ చేయాలి: తుమ్మల**

› 8

## అమిత్‌షాతో రేవంత్ ఏకాంత భేటీ

**కేంద్రమంత్రి ఇంటికి వెళ్లి కలిసిన ముఖ్యమంత్రి**

**ఇరువురి మధ్య అరగంటకుపైగా చర్చలు**

**వివరాలు వెల్లడించని కేంద్ర హోంశాఖ, సీఎం కార్యాలయాలు**

› 8


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

సూచించిన నేటి గ్రుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

| 12 గ్రుడ్ల రిటైల్ ధర | ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో | డ్రెస్డ్ స్కిన్‌తో కిలో |
|---|---|---|
| ₹ 74 | 114 | 197 |
| | **రిటైల్ లైవ్ బర్డ్ కిలో** | **స్కిన్‌లెస్ కిలో** |
| | 136 | 224 |

Conditions Apply.


మూసీ మజిలీ కథలు-1

# జనం కండ్లు 'మూసీ'..

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చింది. గడువు పెట్టి మరీ 6 గ్యారెంటీలను ప్రకటించింది. అందులోనూ 13 ఉప హామీలు. వీటిలో ఎక్కడా మూసీ ప్రస్తావన లేదు.

కానీ 6 నెలలు తిరగకముందే, ఒకటీ అరా తప్ప ఏ గ్యారెంటీ అమలు కాకముందే అకస్మాత్తుగా, హఠాత్తుగా మూసీ ప్రాజెక్టు తెరమీదకు వచ్చింది. దీని ఖర్చు అక్షరాలా లక్షన్నర కోట్లు! ప్రపంచంలో ఏ నదీ సుందరీకరణ ప్రాజెక్టుకూ ఒక దేశం ఇంతటిస్థాయిలో ఖర్చు చేయలేదు.

ఆరు గ్యారెంటీల అమలుకు అడుగు ముందుకు పడలేదు. మూసీ కోసం మాత్రం ఆగమేఘాలపై కూల్చివేతలు!

ఆరు గ్యారెంటీలకు సంబంధించి చిన్న సర్వే కూడా జరగట్లేదు.. కానీ యంత్రాంగమంతా మూసీపై మూకుమ్మడి సర్వే!

ఆరు గ్యారెంటీల అమలుపై సర్కార్ సమీక్షిస్తున్న దాఖలాల్లేవు. కానీ మూసీ ప్రాజెక్టుపై ప్రతిరోజూ సమీక్షల సందడే!

వేల కోట్లు అవసరమయ్యే ఆరు గ్యారెంటీల అమలుకు నిధుల్లేవట! కానీ, లక్షన్నర కోట్లు ఖర్చయ్యే మూసీకి ప్రణాళికలు సిద్ధం!

6 గ్యారెంటీల కోసం సర్కారు తీసుకున్న డాటా ఏమైందో తెల్వదు. కానీ, ఇప్పుడు మూసీ తీరంలో కొలువై లెక్కలు తీస్తున్న యంత్రాంగం!

మూసీ సుందరీకరణ ఇప్పుడు తెలంగాణకు అంత అత్యవసరమైన ప్రాజెక్టా? మిగిలిన పనులు, పథకాలు, పరేషాన్లు అన్నీ పక్కనబెట్టి అమలు చేయకపోతే తెలంగాణ కొంప మునిగేంత అర్జెంటు కార్యక్రమమా? రాత్రిగడిస్తే ఏం కొంపమునుగుతుందోనని శుక్రవారం రాత్రే పేదల కొంపలు కూల్చి చేయాల్సినంత గొప్ప పనా ఇది?

కానీ, రేవంత్ ప్రభుత్వం అట్లాగే చేస్తున్నది. 6 గ్యారెంటీల అమలుకు మాదే గ్యారెంటీ అని చెప్పిన రాహుల్, ప్రియాంక వాటి గురించి నోరు మెదపడం లేదు. మూసీపై ఇంత రచ్చ జరుగుతున్నా.. చూసీచూడనట్టు నోరెత్తడంలేదు. ఇక్కడ మూసీ ప్రాజెక్టు గొప్పతనం గురించి నోరారా అరుస్తున్న నేతలు!.. అక్కడ నోరుమూసుకుని చూస్తున్న పెద్దలు!

ఎందుకీ తొందర? ఏమిటీ దీని వెనక మతలబు? అసలేం జరుగుతున్నది?
భారత్‌కు శత్రుదేశాలుగా భావించే చైనా, పాక్‌లతో పరోక్ష లింకులు!
తెలంగాణ అంటేనే సరిపడని చంద్రబాబు సన్నిహితుల నీడలు!
అవినీతిపరుడిగా జైలుపాలైన సింగపూర్ మంత్రి జాడలు!
ఇన్ని ప్రతికూల శక్తులతో కుమ్మక్కై మూసీపై కాంగ్రెస్ సర్కార్ ఆటలు!

## బాబు చూపిన బాటలో రేవంత్



**పావులు కదుపుతున్నదెవరు? పాచికలు విసురుతున్నదెవరు?**

**నమస్తే తెలంగాణ ప్రత్యేక కథనాలు.. నేటి నుంచి..**



**అప్పుడు నందనవనం.. ఇప్పుడు రివర్ ఫ్రంట్**

**మూసీపై నాటి బాబు ప్లాన్ మళ్లీ తెరపైకి**

**సింగపూర్ కంపెనీకే మాస్టర్ ప్లాన్ బాధ్యత**

**'మెయిన్ హార్ట్'కు అప్పగిస్తూ ఉత్తర్వులు**

**అమరావతిని ఆగం చేసిన కంపెనీ ఇదే!**

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఇదేం సంవత్సరం? 2024 కదా! కానీ ఎందుకో కాలం 25 ఏండ్లు వెనక్కి తిరిగినట్టు , మనమంతా 1999 – 2001కి వెళ్లిపోయినట్టు అనిపిస్తున్నది. కారణం మూసీ కూల్చివేతల వ్యవహారం. మూసీ ప్రాజెక్టు తన మానసపుత్రిక అని రేవంత్ ఎంతగా చెప్తున్నా, ఇది వైఎస్ ఆలోచన అని కేవీపీ లాజిక్కులు లాగినా, చరిత్ర అందుకు సహకరించడం లేదు. ఎందుకంటే మూసీ తీరంలో ఉన్న పేదలను తొలగించి దాన్ని వాణిజ్య కేంద్రంగా మలచాలన్న అసలు ఆలోచన నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిది. ఆనాడు చంద్రబాబు ఏంచేశారో ఆయన సహచరుడు లాంటి శిష్యుడు రేవంత్‌రెడ్డి ఇప్పుడు సరిగ్గా అదే చేస్తున్నారు. మూసీ ప్రాజెక్టుకు నాడు చంద్రబాబు నందనవనం అని పేరు పెట్టారు. ఇప్పుడు రేవంత్ దీనిని ఆధునిక భాషలో రివర్ ఫ్రంట్ అన్నారు. నాడు చంద్రబాబు మూసీ మురికి నీటి ప్రక్షాళన గురించి పట్టించుకోకుండా సుందరీకరణే ముఖ్యమని, పేదల తరలింపే ఫస్ట్ ప్రియారిటీగా తీసుకున్నారు. ఇప్పుడు కూడా సేమ్ టు సేమ్. రేవంత్ కూడా ప్రక్షాళన అని పైకి చెప్తూ.. మూసీని క్లీన్ చేయడానికి బదులు పేదలను క్లీన్ చేసే పనిలో పడ్డారు. మూసీ ఒడ్డు నుంచి తరలించే పేదల కోసమంటూ నాడు బాబు కర్మన్ ఘాట్ సమీపంలో నందనవనం అనే భారీ గృహ సముదాయాన్ని నిర్మించారు. రేవంత్‌రెడ్డి ఆ మాత్రం కష్టం కూడా పడకుండా కేసీఆర్ నిరుపేదల కోసం నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను నింపుతున్నారు. అప్పుడు › 11వ పేజీలో

# ఇక గుండె చెరువే!

## హెచ్ఎండీఏ పరిధిలోని మొత్తం చెరువుల సర్వే

- 45 సంవత్సరాల డాటా ఆధారంగా నిర్వహణ
- ఆ మేరకే ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌ల నిర్ధారణ
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటన
- పాత మ్యాపుల ఆధారంగా హద్దులు: రంగనాథ్





హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ): మీకు హైదరాబాద్‌లో ఇల్లు ఉన్నదా? మీ ఇంటికి సమీపంలో చెరువు లేదా కుంటలు ఉన్నాయా? సమీపంలో కాకున్నా.. కనుచూపు మేరలో చెరువు, కుంట ఉన్నదా? మీరు ఇల్లు కట్టుకొని 20 ఏండ్లు దాటినా.. ఆ నిర్మాణానికి కూడా నోటీసులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతున్నది. హెచ్ఎండీఏ పరిధిలోని చెరువుల ప్రక్షాళన పేరిట కాంగ్రెస్ సర్కారు మరో వివాదాస్పద నిర్ణయం తీసుకున్నది. హైదరాబాద్‌లో చెరువుల రీ సర్వే పేరిట అల్లకల్లోలం చేసేందుకు అడుగులు వేస్తున్నది. ఇప్పటికే హైడ్రా, › 12వ పేజీలో





with you hamesha 1800-209-6006 | xmart | UDAY | పది లక్షల రూపాయల దుర్ఘటన బీమా

**ప్రారంభ ధర కేవలం Veero 1.6 XL CBC V2 వేరియంట్ కోసం మాత్రమే వర్తిస్తుంది. *ARAI సర్టిఫికేట్ ప్రకారం. ప్రమాణిత డ్రైవింగ్ పరిస్థితుల క్రింద. చూపబడిన ఆక్సెసరీలు, స్టాండర్డ్ ఉపకరణాలలో భాగం కావు. స్టాకులున్నంత వరకు. *షరతులు నిబంధనలు వర్తిస్తాయి.

**MOTORLINE AUTO PVT. LTD.:** KARIMNAGAR, JAGITYAL, SIRICILLA - 7799739112.